# రాజు

విశాలమైన రాచబాట.

ఇరువైపులా అందంగా తీర్చిదిద్దిన సుందర సువర్ణకాంతిమయ సౌధాలు. సంపన్నతకూ, సౌఖ్య జీవనానికీ నిదర్శనంగా రాచవీధి ప్రదర్శిస్తున్న ప్రముఖ రాజోద్యోగుల మందిరాలవి.

ముందు రక్షణ ప్రాకారం. కొన్ని గజాల దూరంలో ప్రాంగణశాల. దాని కిరువైపులా అతిథి విశ్రాంతిగదులు. తదుపరి ద్వాపరయుగాంత వాస్తు శిల్ప లక్షణ లక్షితమైన నివాస భవన నిర్మాణం.

చిలుకపంజరాలూ, పంజరాలలో చిలుకలూ, చిలుకల "ఏహి ఏహి!"

"విశ్రమ్యతాం; ఆతిథ్యం స్వీకురుత" వంటి మధుర వచన మంజుల కూజితాలు. పారావతకులాయాలూ, పారావతాల కాలి యందెలల చిరునవ్వడులు, ప్రాకారం నుండి చతుశ్శాలల వరకూ ఉన్న విశాలావరణంలో గమనపథమూ, పథాని కిరువైపులా అందమైన పూలమొక్కలూ, దూరదూరంగా పూర్వపూర్వాధిక ఉన్నతోన్నతమైన పుష్పమంజరుల నికుంజాలూ, వృక్షరాజాలూ, పలు విహంగాల కలరవాలూ, నెమళ్ల అందాలూ:


ఆగంతకుల అంతరంగాలను ఆహరించే అపూర్వ ఐశ్వర్యాభిజాత్య ప్రకటితములైన మనోహర మందిర సముదాయమే ఆ రాచవీథిలో ఎక్కడ చూచినా!

క్రమపద్ధతిలో పథనియమాలు తుచ తప్పక పాటిస్తూ సంచరిస్తున్న రథాలూ, అశ్వికులూ, పాదచారులూ:

మంద్రగంభీరమైన కోలాహలంతో ముచ్చట గొలిపే రాచబాట. మందిరాల మీద రెపరెపలాడే గృధ్రలాంఛన పతకాలు: బంగారు రంగు పట్టువస్త్రంతో చేసిన పతకంలో అరుణారుణకాంతిలో రెక్కలు విప్పి వినువీథిలో స్వేచ్ఛగా భీకరంగా ఎగిరే గరుడ పక్షి చిత్రం.

ఆ గృధ్రధ్వజాన్ని చూచినప్పుడల్లా ఆ రాజ్య ప్రజల హృదయాలలో ఒక అనిర్వచనీయ శౌర్యవీచిక ఎగిసిపడి శరీరాలు పులకించిపోతాయి.

ఆ రాచవీథిలో అడుగుపెట్టి ఇటు ఉత్తరంగా తిరిగి ఒక మేరునగ సదృశమైన కోట గవను నుండి చీలికదారిలోకి నడువగానే మనోహర శ్రవణపేయ వేదగానంతో ముఖరించే విప్రవాటిక సాక్షాత్కరిస్తుంది.




జన్మదిన కథల పోటీలో
సాధారణ ప్రచురణ కథ

జి. సుబ్రహ్మణ్యశాస్త్రి

భూసుర నివాసయోగ్యమైన, ముచ్చటగొలిపే చిన్ని చిన్ని గృహాలు; గృహాల ముందు అటూ ఇటూ రెండు రెండు రాతి స్తంభాల ఆధారంగా నిర్మితమైన వసారా. వసారాలో అటు నిటు రెండు వైపులా తగ్గు అరుగులు. అరుగుల మీద ఒకవైపు సిరిచాపలు. మరోవైపు వెండితీగ లల్లిన కంబళాలు. చాపల మీద చిరుశిఖలతో విభూతి పుండ్రాంకిత ఫాలభాగాలతో, చిదిమిన పాల్గారే పసిమి బుగ్గల సిగ్గులతో బాల వటువులు ఉత్తరీయాన్ని ధోవతిగా గోచీకట్టి, యజ్ఞోవీతధారులై పద్మానన ముద్రాంకితులై ఋగ్యజుస్సామ సూక్తాలను 'వల్లే' వెడుతోంటే; శ్రుతిగా శుకసమూహమూ జతగలుస్తూంటే కాసింత సేపు నిలిచి విని ఒళ్లు పులకించిపోవగా తమంత తామే తమకు తెలియకుండానే మనస్సులో "ఋతం వదిష్యామి! సత్యం వదిష్యామి! తన్మామవతు!" ఇత్యాదిగా ఉపనిషన్మంత్రాలను మననం చేస్తూ పథికులు వెళుతూన్నారు.

ఆ వీధి వెంబడి నడిచినంత మేరా, ఒక చోట ఋక్ మంత్ర ప్రవచనం; మరోచోట యాజుషమంత్ర పాఠం; ఇంకోచోట సామగానాలాపనం; కావ్య చర్చలు; రామాయణ శ్లోకార్థ వివరణలు, తత్కాలీన రాజధర్మ విశేష పాఠ్య బోధనలు; పరాశర, వ్యాస, గౌతమ, జైమినీయ స్మృతి చర్చాగోష్ఠులు; శ్రవణపుటరంజకాలై వినిపిస్తూనే ఉన్నాయి.

ఆ వీధిలో అందరూ నిత్యాగ్నిహోత్రులు, నిత్యమూ గృహస్థోమ, అగ్నిష్టోమ, సాధారణ సోమాది యజన క్రియలాచరించే సదవనీసుర మణి బృందాలే. యజ్ఞక్రియా వషట్కారాంత, స్వాహామంత్రాలతో ఆ వీధి అనునిత్యమూ ప్రతిధ్వనిస్తూ ఉంటుంది. హోమాహుత శిఖాజ్వలితములైన హవిస్సుల నుండి ఆకాశంలో మబ్బుల వలె క్రమ్మిన హోమధూపసుగంధాలు నాసికలకు సోకి హఠాత్సంక్రమిత రోగ్య భావనలతో ఆ దారిన పోయే వారంత "ధన్యోహం! క్షీణాయున్నముపార్జితం" అని గుండెలు నిమురుకుంటూ వెళుతుంటారు.

ఇళ్లలో నుంచి సోమిదేవమ్మల పాకనైపుణ్య సంకేతాలుగా ముక్కు దిబ్బళ్లు వదిలిపోయే ఘుమఘుమ గుభాళింపులు అతిథుల నోర్లూరింపజేస్తూ, 'వీరి జపతపాది సిద్ధిపూర్తి ఎప్పుడో మనకు ఇష్టాపూర్త భోజన ప్రాప్తి ఎన్నడో' అని ఎదురుచూస్తూ ఉంటారు.

ఆ దారి వదలి పడమటికి మళ్లితే చాలు. ఆ వీధి ఒక తిరునాయళ్ల సంబరం. ఆ రాజ్య సమస్త వైభవానికీ అది చిహ్నం. ఆకాశమెత్తు బలిష్ఠమైన భవనాలు. ఆ భవన నిర్మాణ కౌశల్యమే చూపరులకు ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. అంతెత్తేమి? ఆ ముందు వస్తు నిచయ భాండారమేమి! ఆ వెనుక సోపానాలేమి! ముందు వాణిజ్య సముదాయ సౌకర్యం, వెనుక వణిక్ప్రముఖ నివాసయోగ్య మందిరం. ఆ సోపాన నిర్మాణమే విచిత్ర శిల్పశైలీ విన్యాస శోభితంగా కనిపిస్తుంది. ఆ మెట్ల వెంబడి వ్యక్తి కిందకు దిగాలా? పైకి వెళ్లాలా? సందేహంగా కనిపించే నిర్మితీ సౌందర్య మది.

వర్తక ప్రముఖుల వ్యాపార నైపుణ్యానికే కాక, వారి గోప్యజీవనానికీ, వారి మనోచాతుర్య కల్పనకూ అవి ప్రతిరూపాలు.

పొరబాటున దొంగలా వాణిజ్య సముదాయంలో చొరబడి వస్తు ధనాది సంపద లపహరించినా ఆ వీధి దాటి పారిపోగల అవకాశమేలేని నిర్మాణ మది. ఆ భవనాలలో ప్రవేశించిన దొంగ తనంత తాను కారాగారంలోనో, ఇనుప ఊచల బోనులోనో ఇరుక్కుపోయినట్లే లెక్క.

అది విపణివీధి. అక్కడ లాభించని వస్తువు లేదు. ఫలానా వస్తువు కావలెనని వచ్చి వెనుదిరిగిపోయెడి వ్యక్తి ఉండడు.


విపణి వీథి దాటి వచ్చిన తదుపరి వరుసగా ధనాగారం, ధాన్యాగారం, గజశాలలు, అశ్వశాలలు, రథ నివేశనాలు, అత్యంత భద్రశిలా నిర్మిత ప్రహరీ గోడ! ఆ నగరం ప్రవేశించిన నూతన వ్యక్తికి తా నో విచిత్ర ప్రపంచంలోకి వచ్చిన అనుభూతి కలుగుతుంది.

కురు చక్రవర్తి రాజధానీ నగరం హస్తిన చూసినా కలుగని ఆనందం; మయనిర్మితమైన అపూర్వ సభా భవన విరాజితమైన ఇంద్రప్రస్థం దర్శించినా కలగని తృప్తి, సాక్షాత్ శ్రీకృష్ణ పరమాత్మ ద్వారకను చూసినా కలగని సంతుష్టి ఈ నగరం చూస్తే కలుగుతుందని పథికు లందరూ అనుకునే మాటే!

శ్రీకృష్ణుని ఆ బాల్య సఖుడు కుచేలుడే విస్తుపోతున్నాడు.

'ఇది అనాటి శిశుపాలుని చేది నగరమేనా?' అని.

'అబ్బ! ఎంత నికృష్టంగా సాగేవి ఆ రోజులు! ఒక భగవ న్నామ సంకీర్తనమా? ఒక వేద ప్రవచనమా? ఎక్కడైనా హరినామ స్మరణమో, విష్ణు స్తోత్ర పారాయణమో వినిపించేదా? పాంథ సంచారమనే మాటే లేదు! ఇస్సీ! శిశుపాలుని పాలబడి ఆ కారాగార కఠిన శిక్ష క్లేశ మెంత లెంతలుగా అనుభవించాము! తలచుకుంటూంటేనే ఒడలివ్వటికీ జలదరిస్తున్నదే! ఇది కలా, నిజమా? భయంకర నరకం నుండి శుభంకర స్వర్గంలోకి ఊడి పడినంత సౌఖ్యం! నిజంగా ఇది చేది నగరమేనా? ఎంత మార్పు!'



## గుప్తదానం

"మీరు చాలా జాలి గుణం కలవారు. అడగ్గానే యాభైవేలు విరాళం ఇచ్చారు. కానీ చెక్కు మీద సంతకం చేయడం మరిచిపోయారు!"

"దానం చేశాను కదాని నా పేరు బయటపెట్టడం నాకు ఇష్టం లేదు. మీ రిక వెళ్లొచ్చు!"

పి. హిమజాదేవి [చిలకలూరిపేట]

నగర వీథుల్లో హరినామస్మరణ చేసుకుంటూ తిరిగినప్పుడల్లా కుచేలునిలో ఈ మనోభావనలే!

నిజమే! ఒక తరం అంతరంలోనే ఇంత మార్పు అసంభవమే. అయినా సంభవమే అయింది చేది నగరంలో.

హిరణ్యకశ్యపుని పాలన చవిచూసిన జనమే ప్రహ్లాదుని చల్లని నీడలో బతకలేదూ!

శిశుపాలుడు స్వయం దోష ప్రాయశ్చిత్తంగా శ్రీకృష్ణునిచేత చనిపోయాడు. ఇప్పుడు చేది నగరానికి ధృష్టకేతువు రాజు.

శిశుపాలుని కుమారుడే! అయితే నేమి? ధర్మరాజు అతని ఆదర్శమూర్తి.

అందుకే చేది నగరం సకల సౌభాగ్య సంపన్నంగా మారిపోయింది.

ప్రజా జీవనం ప్రశాంతంగా సాగిపోతోంది.

ధృష్ట కేతువు సింహాసనంమీద కూర్చున్నది తక్కువ. జనం మధ్య తిరిగి కష్టాలెరింగి పాలనా విధులు నిర్వర్తించటమే ఎక్కువ.

"రాజుతో మాకేమి పని? ఆయన ధర్మ పాలన మా కవసరం కాని. ఆయనతో మా కష్టాలూ, సమస్యలూ చెప్పుకోవలసిన పనేమి? ఆయనే ఎరిగి తీరుస్తుంటేను!"

ఇదీ చేది నగరంలో ప్రజావాక్కు.

ఈయనగారి పరిపాలనా స్ఫూర్తి చాలామంది మీద ప్రభావం నెరిపింది. జరాసంధ కుమారుడు సహదేవుడూ, నరక తనయుడు భగదత్తుడూ, దృష్టకేతువునే ఆదర్శంగా తీసుకుని రాజ్యపాలన గావించేవారు.

'ప్రజా వాక్యంతు కర్తవ్యం' అనే సూక్తికి ఆ దినాలలో ధర్మరాజు కంటే కూడా నిదర్శనగా నిలబడ్డవాడు దృష్టకేతువు.

"అయ్యో! నా దురదృష్టం! సాందీపని మహర్షి మాటలైనా వినకపోయాను. ఆనాడే వారి మాట విని బలరామకృష్ణుని వెంటే మధురానగరం చేరి ఉంటే ఈ దుష్ట నికృష్ట శిశుపాల నగరంలో ఇన్ని కష్టాలపాలు కాకుండెడివాడను కదా! జన్మస్థానమని భ్రమించి వదలలేక ఇంత వెతలపాలు కావలసి వస్తున్నది!" అని ఆనాడు తీవ్రంగా మనస్థాపం చెందినవాడు కుచేలుడు.

అదే కుచేలుడే ఈనాడు - "ఏమి నా అదృష్టం! ఎంత ప్రశాంత జీవన సౌభాగ్య సంభరితమైన చేది నగరంలో, నా మాతృభూమిలో హాయిగా జీవించగలుగుతున్నాను!" అని ఆనందడోలికలో ఊగిపోతున్నాడు.

ఆ మాటే భార్య వామాక్షితోనూ అన్నాడు. ఆమె నవ్వింది. ఆ నవ్వులో ఒక అందం, ఒక నర్మగర్భమైన భావం, ఒక సాభిప్రాయ సూచనమైన కలరుతం వినవినలు పోయాయి.

విస్తుపోయాడు కుచేలుడు.

"వామా! ఏ మా నవ్వు! వేల భావాల్ని ఒక్క దరహాసంతో విసురుతున్నావు. వయసింత వారినా, ఇంత సంతానతంతువాయవైనా నీలో ఇంకా బింకమూ, పొంకమూ చెడలే దేమి?" అనాడు అర్థోక్తిగా!

"మనిల్లు చూచారా ఒకమారు?" ఇదీ ఆమె ప్రశ్న.

ఆ ప్రశ్న కుచేలునకు ఒక అసంబద్ధ అపశ్రుతిగా తోచింది. బొమలు విరిచాడు. ఆ విరుపులో విసుగూ, కోపమూ, అవమానమూ అన్నీ బయటకు దూకాయి.

"ఒక్కమారేమి! ద్వారకనుండి తిరిగి వచ్చాక ఎన్ని వేలమార్లు చూడలేదు? మనిల్లు కానట్టున్న

దేమని వందసార్లు దీనిచుట్టూ ప్రదక్షిణ చేయలేదూ! ఇది మనిల్లా! అని ఆశ్చర్యంతోనూ, ఇలా మారిందేమి మనిల్లనీ, ఇంత అందమైన మందిరం మనిల్లేనా అని సందేహంతోనూ, మనిల్లే ఇది అని ఆనందంతోనూఎన్నిమార్లు చూడలేదే వామాక్షీ? ఎందు కా ప్రశ్న అనేదే నా ప్రశ్న!" చురుగ్గా అడిగాడు కుచేలుడు.

"ఈ విలాస సుందర భవంతికి పూర్వం మనిల్లు గుర్తున్నదా, స్వామీ!"

"గుర్తు లేకేమి! సర్వ దరిద్ర చ్ఛిద్ర ముద్రాలంకృతం కాదూ! ఎండ సోకని బండా, చలి దూరని కంతా, వాన కురియని చోటూ ఏదైనా ఉండేదా?"

"మ రీ భవన మేమిటి నాథా!"

"ఇదా ! ఇదా ..." పులకించి పరవశించి తన్మయుడైపోతున్నాడు కుచేలుడు. అతార్కికంగా అతని నోట "కృష్ణా! కృష్ణా!" అన్న స్తుతి వెల్వడుతోంది. గొంతు గాద్గదికమైపోతోంది.

"ఇదంతా ... ఆ దీననాథ రక్షకుడు శ్రీకృష్ణ పరమాత్ముని చల్లని చూపుల మహాత్మ్యమే! ఆ ఆపద్బాంధవుని అపార కృపారస సింధువర్షమేనే!" అన్నాడు చేతులు ముకుళిస్తూ.

"చూచారూ! అప్పటి మనిల్లు ... అప్పటి చేది నగరం! ఇప్పటి మనిల్లు, ఇప్పటి చేది నగరం - రెండు మార్పులకీ ఆ శ్రీకృష్ణ పరమాత్మే కారణం! అర్థమయిందా?"

కుచేలునికి హఠాత్తుగా జ్ఞానోదయమైనట్లయింది. అశాంతి ఏదో తొలగినట్లయింది.

"వామా! నిజమే. ఆ శ్రీకృష్ణ పరమాత్మ కారణం ... కాదు ... కాదు ... ఆ జగన్నాటక సూత్రధారి కృపా కటాక్ష వీక్షణమే కారణం!"

"ఇప్పటికైనా గ్రహించారు, సంతోషం!" వామాక్షి లేచి వంటింట్లోకి కదలబోయింది.

"అది కాదు, వామా!" ఏదో ఆలోచిస్తూ, ఎటో చూస్తూ అన్నాడు.

సాలోచనగా పతిదేవుని ముఖంలోకి చూస్తూ నిలిచింది వామాక్షి.

"మ రేమిటింకా?" అడిగింది.

"శిశుపాల దురాగతా లుండగానే కాదూ నేను ద్వార కేగినది?"

"అవును."

"నే వచ్చాకే కదూ ఈ ఇల్లు మారింది!"

"వస్తూండగానేలెండి!"

"అదేలెద్దూ! మొత్తంమీద నేను కృష్ణపరమాత్మను చూసి వచ్చాకే ఇల్లు మారింది, మన జీవితాలూ మారాయి, ఈ నగరమూ ..."

"మారిందంటారు."

"కాదూ?" కుచేలుని ముఖంలో ఏదో కొత్త కాంతి.

వామాక్షి సాపేక్షంగా భర్తముఖం వీక్షించింది. ఆ కాంతిలో కనబడీ కనబడక పొడసూపిన కించిత్ గర్వరేఖను గమనించింది.

ఇన్నేళ్లగా లేని మహదాశ్చర్యం ఆమెలో కలిగింది. కొన్నేళ్ల కిందటి పతిదేవుని నిర్లిప్త నిరామయ నిరంజన ప్రశాంత గంభీర భక్తిముద్ర ఆమె మనఃఫలకంలో తటిల్లతలా మెరిసి మాయమైంది.

'ఇంత సుందర మందిరమూ, ఇంత అనంతైశ్వర్యమూ, ఇన్ని సుఖ విలాస జీవన ప్రసాదాలైన సమస్త వసతులూ, వస్త్రాలూ చూచి కూడా పెదవి విరచి 'ఆ కమలాకాంతుని పాదపద్మయుగళ పరిషేచనానందం ముందు ఇవన్నీ తుచ్ఛం! అల్పాత్పల్పం ... నా కివేమీ వద్దు! ఆ దేవదేవుని నామస్మరణ చాలు! ఆ కృపా సముద్రుని అనుగ్రహానికి ధన్యవాదాలు!' అని ఎంతో వినమ్రంగా నిర్లిప్త, అవికార భావనతో పలికిన కుచేలుడేనా ఈయన! ఇన్నేళ్లకి ఎందు కీ గర్వచేతనం సాక్షాత్కరించిం దీయన అంతరంగంలో! ఇది పెరిగితే ఎలా?' ఇదీ వామాక్షి మనో మథనం.

"పలకవేమి వామాక్షీ!" కుచేలుని గళంలోనూ ఒక గాంభీర్యం.

ఆ గాంభీర్యం పొరలమాటున గర్వచాలనం గమనించింది వామాక్షి.

"నిజమే స్వామీ! ఇన్నేళ్లకా మీ కా విషయం స్ఫురించిందీ! మరి ఒకమారు మళ్లీ ఆ జగన్నాథుని దర్శించి మీ ఘనత మీ బాల్య సఖుని చెవిలో వేసి వస్తే మంచిది కాదూ!" ఆమె పురమాయింపులో ఆంతర్యం వేరే.

ఆ ఆంతర్యభావన తప్పకుండా సత్ఫలితమిస్తుందనీ విశ్వాసం ఆమెకు.

"ఔను, వెళ్లి రావాలి! ఒక మంచి రోజు చూసుకుని బయలుదేరుతాను!" ఒక నిశ్చయ భావనతో సెలవిచ్చాడు కుచేలుడు.

ముహూర్తం దొరికేలోగా వారం రోజులు గడచిపోయాయి.

ఈ వారంరోజుల్లో చేది నగరంలో ఏ వీథిలోనూ కుచేలుని గురించే సంభాషణలు సాగిపోయాయి. కొందరు 'ఔరా!' అని ముక్కున వేలేసుకున్నారు. కొందరు 'ఔగదా! మరి' అన్నారు. 'ఉండవచ్చు గాక' అని కొందరు అనుకున్నారు.

చిన్నగా ఈ వార్త రాజు చెవినా పడింది.

రాజున్నూ ప్రజలలోని మనిషేనాయె! పదిమందిలో ఒకడుగా తానూ ఆ కుచేలుని కబుర్లు విన్నాడు.

---



## రాజాజీ హితోక్తి

మద్రాసు ముఖ్యమంత్రిగా చక్రవర్తి రాజగోపాలాచారి నియమితులైన తర్వాత బెంగుళూరు సెంట్రల్ కాలేజీ పూర్వ విద్యార్థి సంఘం వారి ఇష్టాగోష్ఠి సమావేశానికి ముఖ్య అతిథిగా ఆహ్వానించబడ్డారు. ఆ సందర్భంలో ఆయన చెప్పిన మాట లివి - "మిత్రులారా! ఈ గౌరవం కోసం నేను చాలాకాలం నుంచి ఎదురుచూస్తున్నాను కనుక నేను ఉప్పొంగిపోతున్నాను. నన్ను ఇక్కడికి మద్రాసు ముఖ్యమంత్రిగా పిలిచారు. రాజగోపాలచారిగా కాదు. ఇప్పుడు మీరు పదవిని, అధికారిని గౌరవిస్తున్నారు. కాని మీ పూర్వ విద్యార్థిగా కాదు. మీరు ఇటువంటి విగ్రహారాధనను నిలిపివేయండి."

సేకరణ : పి. శేషంశెట్టి [నంద్యాల]

---

"ప్రభూ! విని కూడా ఊరుకున్నారా? ఎవ రా కుచేలుడు? మీ నగరంలో ఒక పౌరుడు మాత్రమే కాదా! ఇతర జనానికి లేని ఆధిక్యత అతని కేమిటి? ఆ శ్రీకృష్ణుని చెలికా డయినంత మాత్రాననే ఇంత గర్వమా? మీ రీ తీరున చక్కగా పరిపాలించగలగటం ఆ కుచేల విప్రుని ప్రభావమా? ఏ మతని అహంకారం?" ఆ రాత్రి రాణీవారు దృష్టకేతువుతో చాలా నిరసనగా మాట్లాడారు.

ఆమెలో కాస్త క్షాత్ర తేజం హెచ్చు. కేకయ వంశరక్తం జీర్ణించుకున్న పడతి ఆమె.

"శాంతించు, దేవీ! శాంతించు! ఆ కుచేలుడు పరమాత్మ అయిన శ్రీకృష్ణుని సహాధ్యాయి అయిన కారణ మాత్రంగానే ఆ కృష్ణునివలెనే మనకు పూజ్యుడు. అవునన్నంత మాత్రాన మనకు వచ్చిన తక్కువదన మేమీ లేదు. కాదని అతనిని దండించి మనం సాధించునదీ లేదు. అన్నీ తెలిసిన జగన్నాటక సూత్రధారి! అతడే అన్నీనవరించగలడు! మనం నిమిత్త మాత్రులం! పొగడ్తలకు పొంగక, విమర్శలకు వినుగువడక ప్రజా క్షేమం సాధించడమే ఉత్తమ రాజలక్షణం ... నేను ప్రజాసేవకుడను!" - దృష్టకేతువు నిశ్చల ప్రశాంతవదనంలోకి చూచిన రాణి అతని పాదాలకు నమస్కారం చేసి వెడలిపోయింది.

కుచేలుడు ద్వారకకు పయనమయ్యాడు.

వెనుకటివలె నడచి పోవలసిన అగత్యం అతని కిప్పుడు లేదు. అయినా వెనకటివలెనే నడచిపోవలెనని ముందు అనుకున్నాడు. ఆ వెంటనే 'ఎందుకు నడచిపోవలె! వృథా కాలయాపన!' అని మనసులో మరో దృఢమైన భావన చెర్నాకోలతో కొట్టింది. రథం సిద్ధపరచుకున్నాడు.

ఇంతలో కుచేలుని భవంతి ముందు చేదిరాజు దృష్టకేతువు కార్డీ రథమే వచ్చి నిలిచింది.

ప్రజలంతా విస్తుపోయి చూస్తున్నారు.

"నిజమే! కుచేలుని ప్రభావమే! లేకపోతే చేది ఇలా మారేదా? చూడు, చూడు! ఆ రాజుకు ఈయనమీద ఎంత ప్రత్యయమో! స్వయంగా వీడ్కోలు పలికేందుకు కుచేలుని మందిరానికే వచ్చినాడు!" అనుకుంది జనం.

రాజుగారే స్వయంగా రథంమీది త నింటికి వచ్చారనగానే కుచేలుని ముఖం ఇంకా దీప్తవంతమయింది. వామాక్షి వైపు చూశాడు. ఆ చూపుల్లో అర్థమే కాదు, ఆ ముఖ కాంతిలోని ఇంకా పొడవైన గర్వరేఖా గ్రహించింది వామాక్షి.

"విప్రోత్తమా! తమ రెంతో ధన్యాత్ములు! మీ రెప్పుడు కోరితే అప్పుడే కృష్ణస్వామి దివ్యదర్శనం మీకు లభ్యం! మీరు ద్వారకేశుని సన్నిధికి వెళుతున్నారని తెలిసింది. అందుకే అవిగో ఆ కానుకలు తెచ్చాను. ఆ స్వామికి నా హార్దిక నమస్కారాలతోపాటు ఆ కానుకలనూ అందించండి! తమరు నా రథంలోనే పయనించండి!" అని ఎంతో వినయంగా సాంజలిబద్ధుడై అర్థించాడు దృష్టకేతువు.

కుచేలుని నోట మాట రాలేదిక! ఠీవిగా వెళ్లి రథ మధిరోహించాడు.

రథం కదిలింది.

కుచేలుడు తనను చూస్తున్న ప్రజ లందరివైపూ గర్వగంభీర దరహాసంతో చూస్తూ, చేతు లూపుతూ కదలిపోయాడు.

దూరం నుండే గరుడ ధ్వజాలతో కాంచన సౌధయూధాలు తళతళ లాడటం రధికుడైన కుచేలుని కంటబడి శరీరమూ, మనసూ కూడా పులకుంచిపోయాయి. మనసులోనే కాకుండా, నోరారా కూడా "హే కృష్ణా! జగన్నాథా! లోకరక్షకా! కమలావతే! గరుడగమనా! ఆర్తశరణ్యా!" అంటూ భక్తి పారవశ్యంతో స్తోత్రపాఠం జపిస్తూ రథాన్ని కోటగుమ్మం వద్దే నిలువుమన్నాడు.

రథం నిలిచింది.


పాదచారిగా పరమాత్మ దివ్యనామ స్తోత్రం చేస్తూ రాజభవనం వద్దకు వచ్చాడు.

ద్వారపాలకులు తలలు కొస్త నెరసి, పలితదీర్ఘశ్మశ్రువులూ, కనుబొమలతో వయసు వాలినా, కృష్ణ వాత్సల్యం కారణంగా ఇంకా ఆ జగన్నాథుని సేవ చేయటంకోసం ఆ వాకిట జయవిజయుల్లా నిలచిఉన్నా రనిపించేలా సాయుధులై మొత్తలని అనుకు నిలుచున్నారు.

వారు కుచేలుని చూడగానే గుర్తించారు.

"నమస్కారములు, స్వామీ! ఆ ... నాడు వచ్చి శోషతప్పిన బక్క బాపనయ్యలే కదూ మీరు! పరవాలేదు, పుంజుకున్నారు. స్వామి దయ అలాంటిది! మళ్లీ వచ్చినారు? స్వామికోరకా?" అని పలకరించారు.

"ఓరి! మీరటరా? ఇంకా ఈ కొలువులోనే ఉన్నారూ! వెళ్లి స్వామితో చెప్పిరండి నేను వచ్చానని! ఇదుగో, నే నంటే ఎవరనీ? 'మీ చిన్ననాటి స్నేహితుడు కుచేలుడు వచ్చాడని!' "




ద్వారపాలకులు ఒకరి మొగా లొకరు చూసుకున్నారు.

"ఏమిటర్రా? ఎందుకా వెర్రి చూపులూ?"

"స్వామిగారు లేరయ్యలూ! కొలువు నుండి పొద్దుటే బయటికి వెళ్లిపోయారు."

"ఎప్పుడు వస్తారు?"

"ఇక రేపు పొద్దుటే, స్వామీ!"

"అయితే స్వామివారి అంతఃపురానికే వెళ్తాను!"

"అది మంచిది, స్వామీ!"

కుచేలుడు కృష్ణ నామస్మరణ చేసుకుంటూ రుక్మిణీదేవి మందిరానికి వెళ్లాడు. రుక్మిణి కుచేలుని గుర్తించింది. అతన్ని గుర్తించగానే భయపడి అతని ఉత్తరీయంకేసి చూడసాగింది.

కుచేలుడు చాలా తీవిగా నవ్వాడు.

"అవ్వుట్లా ఇదేమీ చిరుగుల ఉత్తరీయం కాదమ్మా, రుక్మిణమ్మా! ఇది బంగారు జరీ శాలువా! చూడు, ఎంత నిగనిగలుపోతోందో!" అంటూ మీద నుండి తీసి విదిలించి మళ్లీ భుజాలమీద కప్పుకున్నాడు.

"హమ్మయ్య!" అనుకుంది. కానీ అది ఆమె నోట బయటే వచ్చేసింది.

కుచేలున కది మరోలా వినిపించింది.

"ఎవరమ్మా! మా అమ్మయ్యేనా, వామాక్షి? దాని కేం మీ అందరి అనుగ్రహంవల్లా అదీ, పిల్లలూ అంతా బాగానే ఉన్నారమ్మా!" అన్నాడు.

"మ రీమారు స్వామివారి కేమీ తేలేదా కుచేలా?"

"లేదమ్మా! కేవలం నా చిరమిత్రుని మరోమారు చూచిపోవాలనే తొందరలో ... అయినా మా ధృష్టకేతువు పంపిన కానుకలు తెచ్చానమ్మా! ఉత్తచేతులతో నేం రాలేదు!" అంటూ ఆ కానుకల్ని అక్కడ తూగు టూయెలమీద ఉంచాడు.

ఆతిథ్యం అయిపోయింది. భోజనానికి ఆహ్వానమూ అందింది. అంతవరకూ విడిది౦ంట బన ఏర్పాటు అయింది.

స్నాన సంధ్యాదులు ముగించుకుని చక్కటి వసతిగృహం వాలేయన చంద్రశాలలో మెత్తని పాన్పు మీద నడుం వాల్చాడే కానీ కుచేలునకు కునుకు పట్టనేలేదు.

మనసు మనసులోను లేదు.

ఆనాడు చిరుగుల మాసికలతో వచ్చిన దరిద్ర కుచేలునికి అష్టమహిషీ సమేతంగా వచ్చిన శ్రీకృష్ణ పరమాత్మ ఘనాశ్లిష్ట స్వాగతం లభించింది. ఈనాడు అదేమో మధ్యాహ్నం కావచ్చినా కృష్ణదర్శనం కాలేదు.

ఎందుకు పిలువు వచ్చింది. వచ్చిన సేవకుని వెంట రుక్మిణీ మందిరానికి వెళ్లాడు కుచేలుడు.

అక్కడ భోజనశాలలో తన కొక్కనికే వడ్డన.

"స్వా మేడమ్మా!" ఎంతో అనంతృప్తి గొంతుతో.

"ప్రభువుల కన్నో పనులు, స్వామీ! వేళాతిక్రమణం చేయకుండా అతిథులకు సపర్యలు చేయాలని వారి శాసనం! మీరు భుజించి విశ్రాంతి తీసుకోండి! స్వామివారు వచ్చిన వెంటనే మీ రాక తెలియగానే పరుగున మీ వద్దకే రారూ!" రుక్మిణి ఎంతో సౌమ్యంగా, లాలనగా చెప్పింది.

"ఔను, నా రాక తెలిస్తే అన్ని పనులూ వదులుకుని రాడూ!" మళ్లీ అతని ముఖంలో ఒక వింత కాంతి. తృప్తిగా, తుష్టిగా, షడ్రసోపేతమైన విం దారగించి విడిదికి వెళ్లిపోయాడు. మెత్తని తల్పంపై నడుం వాల్చగానే ఎప్పు డావహించిందో నిద్రా దేవి కుచేలుని సర్వేంద్రియాలలో తానే విహారం చేయ నారంభించింది.

ఆలయాలలోని ఘంటానాదాలకు ఉలిక్కిపడి తల్పం నుండి లేచాడు కుచేలుడు. చుట్టూ చూచాడు. మరకత మణిదీప మాలికలతో సాలంకృత వైకుంఠంలా వెలిగిపోతూ సాక్షాత్కరించింది ద్వారక. చంద్రశాల విశాల వాతాయనం మీదకు వచ్చి చుట్టూ చూశాడు.

ఆలయాలలో ప్రదోషార్చనా మంత్రాలూ, మంగళారాత్రికల ఘంటా నినాదాలూ చెవుల్లో సోకి అనిర్వచనీ యానందాన్ని కలిగిస్తున్నాయి. తూర్పునుండి దట్టంగా తరుముకు వస్తున్న చీకటి ఆకాశమంతా పరచిన నల్లచీరల వరుసలుగా కనిపిస్తుంటే, పడమట సముద్రాంత్యభాగంలో రేఖామాత్రంగా సాంధ్యారుణకాంతి పొడవాటి ఎర్ర గీత మాదిరి తోస్తూంటే, ఉవ్వెత్తున సాగర తరంగాలు, వాటి మృదంగ ధ్వానాలూ కుచేలుని ఒక అపూర్వ స్వాప్నిక జగత్తులోకి తీసుకువెళ్లాయి.

క్షణం ఆనందం. అది అనిర్వచనీయం, అలౌకికం!

మరుక్షణంలోనే తొలగిన భ్రాంతి. మనసులో చలితాలోచనాతరంగం, అంతలోనే విచారం అది లౌకికం!

'ఛీ! ఇంత సుఖ సుషుప్తి ఏమి? నా స్వామి వచ్చి నా నిద్ర చూచి నిద్రాభంగ మేల కల్పించవలె నని వెళ్లెనా? అసలు వచ్చెనా? అతడే రావటం తటస్థించిన నా నిద్ర దానంతన అ దేల తొలగదు? నిద్ర తొలగలేదు! స్వామి రాలేదు! ఏల రాలేదో? నావంటి భక్తుని, చిరకాల మిత్రునీ చూడ వీలులేని రాచకార్యము లేమున్నవనీ?' - మనసులో ఒక వెలితి!

వెంటనే స్నానాదికం ముగించి నూతన చేలములు ధరించి రుక్మిణీ మందిరం; అటునుండి సాత్రాజితీ సౌధం, అక్కడ నుండి మిత్రవిందా భవనం, జాంబవతీనిలయం - అన్నింటా ఒక్కటే సమాధానం -

"స్వామి వా రింకా రాలేదు!"

రాత్రి పది గంటలు కావచ్చినది. తిరిగి తిరిగి అలసి సొలసిన కుచేలుని ఆకలీ, ఓపికా రెండూ నశించాయి.

విడిది మందిరం వెళ్లాలనిపించలేదు. అందుకు రెండు కారణాలు. ఒకటి ఆ దివ్పుడు తాను నిలచియున్న వీథికి చాలా దూరంలో ఉంది. రెండవది తనకంటే అవ్వులు కృష్ణున కుండరనీ, తననే ముందు చూచుననీ తా ననుకున్నా కృష్ణస్వామి దర్శనం ఇంతవరకూ తనకు కాలేదు. కానప్పుడు, తా నతని కేమీ కానప్పుడు, తనే అతనికి కానివానిగా కనబడుతున్నప్పుడు అతని రాచవీథికి చిహ్నమైన ఆ విలాస వసతి మందిరవాసం తనకూ కాబట్టనిదే!

అలా ముందుకు నడిచాడు.

పథికులకోసం సర్వవేళానంవన్నంగా నిర్మించిన పాంథశాల కనిపించింది. కుచేలునకు ప్రాణం లేచివచ్చింది. ఒక్కసారిగా ఆకలీ, దప్పికా, అలసటా - అన్నీ ద్యోతకమయ్యాయి.

వినవిన నడిచి నత్రం ప్రవేశించాడు. వినయ స్వాగతం లభించింది. స్నానానికి వేడి నీరు, శుభ్రమైన అంగవస్త్రాలూ, ఉత్తరీయమూ, రుచికరమైన భోజనమూ, విశ్రమించేందుకు మంచి గదీ - అన్నీ లభించాయి

కుచేలునకు ఆశ్చర్యం మీద ఆశ్చర్యంగా అన్నీ జగదద్భుతాలుగా కనిపించాయి. గదిలో విశ్రమించినా, అలసిన ఆ శరీరానికి చిరుగాలులు సోకినట్లయి బయటి ఆవరణంలో అరుగులమీద మీదిసెల్లా వరుచుకుని కాసేవు వడుకుందామని బయటికి వచ్చాడు.

అర్ధరాత్రివేళ, కృష్ణవక్షం కావటంమూలాన చీకటి పెనుజడలు విప్పినట్లున్నది. నక్షానికంతా కలిపి ఒకే ఒక్క మణిదీవం ఒక మూల వెలుగుతోంది. దూరంగా ద్వారకానగర వీథుల్లోనూ రాచవారి మరకత దీపాలు మాత్రమే మినుకుమినుకు మంటున్నాయి. దూరంగా వశ్చిమ నముద్ర తరంగ నంగీతం నకల వాద్య విన్యానమయంగా వినిపిస్తోంది.

అరుగుమీద నడుంవాల్చిన కుచేలుని శరీరానికి చల్లని గాలులు సోకుతున్నాయి. నిద్ర కళ్లమీదకు వాలిపోతున్న నమయంలో శ్రవణ మధురంగా మరేదో వినిపించింది. ఉలికిపాటున లేచి కూర్చుని, ఆ శబ్దం వినిపించిన వైపే చెవి యొగ్గాడు.

"స్వామీ! జగన్నాయకా! దీనబాంధవా! కృష్ణా! దీనులపై నీ కెంత దయస్వామీ! పిలిచిన వలికే దేవుడవయ్యా! చాలు, ఇక ఈ తనువు వాలినా నాకు దుఃఖం లేదు, స్వామీ!"

మాటలు వినవస్తున్న గదివైపు కుచేలుని కాళ్లు దారితీశాయి.

'నందేహం లేదు, ఈ గదిలోనే' అని ఆ గదిముందే ఆగాడు కుచేలుడు.

తలుపులు ఓరగా తెరుచుకునే ఉన్నాయి. చిన్నగా ఆ తలుపుల నందులోనుంచి లోపలికి చూశాడు.

శతవృద్ధు ఒకడు. దేహం మీద నూలుపోగు లేవీ నరిగా లేవు. చింకి చావమీద అస్తవ్యస్తంగా వడున్నాడు. అతని కిరువైపులా కన్నీళ్లతో అతని కుటుంబ నభ్యులేమో వికార శరీరాలూ, వస్త్రాలతో నర్వ దరిద్రంగా కనిపిస్తూ, ఆ మునలివానివైపే చూస్తూ, శ్రీకృష్ణ వరమాత్మ వైపే చూస్తూ నిలబడున్నారు.

ఆ చావంతా కల్మష భూయిష్ఠంగా ఉంది. శరీర ధ్యాన తప్పి, అవయవాలు అదువుతప్పి అన్నీ ఆ చావమీదే జరిగి ఆ చారికలు చావచుట్టూ వరచుకునున్నా నేలమీద ఆ వృద్ధుని వక్కే నిర్వికారంగా కూర్చొనున్నాడు నీలమేఘశ్యాముడు.

వినయంగా చేతులు జోడించి ఆ స్వామి వక్కనే నిలుచునున్నాడు నత్రం యజమాని.

"ఊఁ, ఇన్ని రోజులూ నా కేల చెప్పలేదు, దారుకా?" సౌమ్యంగానే అయినా, ఆ ప్రశ్నలో తీవ్రత ఉంది.

"లేదు, ప్రభూ! ఈ పేద బాటసారి గుంపంతా అచేతనంగా ఆ దారిన చెట్టుకింద పడిఉండటం ఈ ఉదయమే గమనించి ఇక్కడ చేర్చాను!" దారుకుని నమాధానం.

"స్వామీ! కృష్ణా! నా తండ్రీ! ఇక నన్ననుగ్రహింపవయ్యా!" ఆ వృద్ధుడు కృష్ణుని చేతిని తన రెండు చేతులతోనూ పట్టుకున్నాడు గట్టిగా. ఆ వృద్ధుని కళ్లు ధారాపాతంగా వర్షిస్తున్నాయి. చుట్టూ ఉన్న అందరి కళ్లూను.

కృష్ణుడు నత్రాధికారివైపు చూశాడు. ధారుకుడు వెంటనే స్థాళితో నీళ్లు తెచ్చాడు. తన గళసీమలోని వనమాల నుండి ఒక్క దళం తెంచి ఆ నీళ్లలో వేసి ఆ నీరు ఆ మునలివాని గొంతులో మూడు చుక్కలు పోశాడు. అందరూ అలానే చేశారు.

"కృష్ణా! కృష్ణా! కృష్ణా!" అంటూ తలవాల్చాడు వృద్ధుడు.

"అన్నీ స్వయంగా దగ్గరుండి ముగించు! వీళ్లందరి శరీరాలలోనూ శ్రాణ వచ్చేవరకూ ఇక్కడే ఉండనిమ్ము!" అంటూ కృష్ణుడు లేచాడు.

కుచేలుడు వరుగున వచ్చి అరుగుమీద ముసుగుదన్ని వడుకున్నాడు. ఊహుఁ, కృష్ణుడు తనవద్దకి రాలేదు. ఓరకనులతో అంతా చూస్తూనే ఉన్నాడు కుచేలుడు. గది గదికీ వెళ్లి అందరి యోగక్షేమాలనీ విచారిస్తున్నాడు కృష్ణుడు.

'నా వానన సోకలేదేమి ఈ స్వామికి? నా నంగతి అక్కర్లేదా? గదులల్లో ఉన్నవాళ్లే కనిపించగా, గది బయట నే నొకడ నున్నా నన్న ధ్యానయినా రాలేదేమి?' కుచేలుని మననులో భావ వరంవర। ఎప్పుడో నిద్రవట్టేసింది.

చెవులలో మధుర మనోహరంగా పిల్లనగ్రోవి నుప్రభాత రాగాలావన వినిపిస్తోంది. ఉషోదయ సాగర తరంగ వీచికల శీతలానిలాలు శరీరానికి హాయిగా సోకుతున్నాయి. నెమ్మదిగా కళ్లు తెరిచి అరచేతులు చూసుకుందామనుకున్న తన కళ్లను తానే నమ్మలేకపోతున్నాడు కుచేలుడు.

లీలామానుష వేషధారి, త్రిజగత్కల్యాణకారణుడు, జగన్మోహన మంగళాకారుడు, వంశీమోహనుడు కటిక రాతిమీద, తనవక్కన కూర్చుని తనకు మేలుకొలుపు పాడుతున్నాడు. అప్రయత్నంగా కుచేలుని కళ్లు అశ్రుపూరిత లయ్యాయి.


"కృష్ణా! దీనశరణ్యా! స్వామీ! ఇంతసేపటికి నేను గుర్తువచ్చానా స్వామీ! నా స్వామీ! నా హృదయ వల్లభా!" అంటూ పాదాలంటి నమన్కరించబోయాడు.

"ఆఁ, ఆ! ఇదేమి కుచేలా! విప్రవరుడవు! క్షమించు మిత్రమా, రాజును కదా! అందరి బాగోగులూ చూడాలి! 'కృష్ణా నీవే దిక్కు!' అని మొరపెట్టుకునే అందరి వద్దకూ వెళ్లాల్సివస్తుంది. ఇప్పుడు నీ కా అవనరం లేదు కదా! నా కోసం నీ వెన్నిరోజులయినా ఉండగలవు! కానీ, దీనులు, అనాథలు, ఆవద్బతితులు, అభాగ్యులు, పేదలూ - ఎందరో పావం, అనుక్షణం నా నహాయం కోసం అర్థిస్తుంటే వరుగెత్తక తప్పలేదు!"

మందహాన వదనారవిందం నుంచి ఇంకా కృష్ణవనో మకరందం జాలువారుతూనే ఉంది.

"కృష్ణా! ఇక చాలు! ఈ జన్మకు ఈ కించిద్ గర్వరేఖకు శిక్ష చాలు! కృష్ణా! ఎప్పుడూ నా మనన్సులో నీవే నిలువవయ్యా! రాజువై నన్నూ ఆదుకోవయ్యా!" అంటూ లేచి వడివడిగా నడచిపోయాడు.

చేది రథం ఒంటరిగా ఊరు చేరింది. ★



## చింతచెట్లు ఏనాటివి?

**వృ**క్ష శాస్త్రంలో టమరెండిస్ ఇండికమ్ అని పిలవబడే చింతచెట్టు తొట్ట తొలుత అరేబియాలో తలెత్తింది. ఆసియా ఖండంలో శాఖోపశాఖలుగా ఎదిగింది.

మన దేశంలో ప్రతి ఏటా రెండున్నర లక్షల టన్నులుకు పైగా చింతపండు ఉత్పత్తి అవుతోందని ఒక నర్వేలో తేలింది.

శ్రీలంకలో 426 అడుగుల చుట్టుకొలత కలిగిన ఓ చింతచెట్టు 220 నంవత్సరాలుగా ఎన్నో క్షామాలను ఎదుర్కొంది.

విటమిన్ 'సి', ఆస్కార్బిక్, ఆమ్లం, టార్టూరిక్ ఆమ్లాలకు తోడు మరికొన్ని విటమినులు, కాల్షియం ఉన్నాయి.

సత్యమూర్తి, (వాడ్రేవువల్లి]